## కవితను కలిసిన చింతమడక గ్రామస్తులు



మాట్లాడుతున్న జాగృతి అధ్యక్షురాలు కవిత

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని కవిత స్వగ్రామమైన చింతమడకకు చెందిన వివిధ కుల సంఘాల నాయకులు గురువారం పార్టీలకు అతీతంగా హైదారాబాద్‌కు వెళ్లి జాగృతి అధ్యక్షురాలు కవితను కలిశారు. ఈనెల 21న జరిగే బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా చింతమడకకు రావాలని గ్రామస్తులు ఆహ్వాన పత్రికను ఆందజేశారు. కార్యక్రమంలో గ్రామంలోని అన్ని కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## గూడు లేని ప్రతి పేదకు ఇందిరమ్మ ఇళ్లు

**చిన్నకోడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** గూడు లేని ప్రతి పేదకు కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అజ్జు యాదవ్ అన్నారు. మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లిలో గురువారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ముగ్గు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే గూడు లేని ప్రతి నిరుపేదకు దశల వారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు ముందుకు సాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గీతాంజలి, కాంగ్రెస్ నాయకులు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిక్కుడు అనిల్‌కుమార్, చింతల రాజు యాదవ్, దుగ్యా వెంకటేశం, బైరోజు రమేష్‌చారి, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి. వర్కోలు రాజయ్య, నాగేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మంద బాబు, పంచాయతీ సిబ్బంది తిమ్మాపురం శ్రీనివాస్, దానబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

## బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**కోహెడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని నారాయణపూర్ వయా గొట్టమిట్ట వరకు రోడ్డుపైన రూ.91.55 లక్షలతో చేపట్టిన హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాల రాకపోకలకు ఎంతో ముఖ్యమైన బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మండల పరిధిలోని సిసిపల్లి నుంచి మైసంపల్లి వరకు వయా కాచాపూర్ రోడ్డుపైన రూ. 57 లక్షలతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ హైమావతి, ఆర్డీవో రామ్మూర్తి, ఎసిపి సదానందం, ఎఎంసి చైర్మన్ నిర్మలా జయరాజ్, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, కళాశాలలు, వసతి భవనాలకు సంబంధించి**

## ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**మెదక్ టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** వర్షం కారణంగా ప్రభావితమైన శిథిలావస్థలో ఉన్న అన్ని సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధంచేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అన్ని సంక్షేమ పాఠశాలల అధికారులు, ఆర్‌సిఓలతో గూగుల్‌మీట్ ఏర్పాటుచేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని పురాతన పాఠశాలలు, వసతిగృహాలు శిథిలావస్థకు చేరుకుని కూలిపోయే ప్రమాదం ఉన్నవాటిని క్షేత్రస్థాయిలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, పరిశీలించి మరమ్మతులకు గురైన వాటిని వెంటనే గుర్తించి నివేదికలు తయారుచేసి అందజేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో నివేదికలు తయారు చేసేటప్పుడు పారదర్శకత పాటిస్తూ గడువు తేదీలోగా తయారుచేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలకు వసతిగృహాలకు అవసరమగు మౌలిక వసతులపై ఆరా తీశారు. కార్యక్రమంలో అన్ని సంక్షేమ శాఖల ఉన్నతాధి కారులు ఇరిగేషన్ పంచాయతీరాజ్, ఈఈటిడబ్ల్యూ ఐడిసి అధికారులు పాల్గొన్నారు.

## హత్నూర మండలంలో ఎంపిటిసి స్థానాలు ఖరారు

### 16 ఎంపిటిసి స్థానాలు, 42894 మంది ఓటర్లు

**హత్నూర సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** మండలంపరిధిలో ఎంపీటీసీ స్థానాల ఖరారయ్యాయి. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా హత్నూర మండలం పరిధిలోని 38 గ్రామ పంచాయతీలలో, 16 ఎంపీటీసీ స్థానాలను అధికారులు ఖరారు చేశారు. వీటి పరిధిలో ఉన్న ఓటర్ల జాబితాను ఈనెల 10న ఫైనల్ లిస్ట్ ప్రచురితం చేశారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించారు. హత్నూర మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలలో మొత్తం 42,894 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళలు 22051, పురుషులు 20841 ఓటర్లు, ఇతరులు 2 ఉన్నారు. ఎన్నికల నిర్వహించడానికి 81 బూత్‌లను ఏర్పాటు చేశారు. సగటున ఒక బూత్‌కు 530 మంది ఓటర్లు ఉన్నారు. ఎంపీటీసీల వారీగా ఓటర్లు ఈ విధంగా ఉన్నారు. సిరిపురం 2620 ఓటర్లు, లింగాపురం 3020, కొన్యాల 1763, పన్యాల 3007, సికింద్లపూర్ 3254, హత్నూర 32 53, కాసాల 3875, దౌల్తాబాద్1, 3227, దౌల్తాబాద్2, 2209, తుర్కలఖానాపూర్ 2992, బోరుపట్ల 2001, గుండ్ల మాచునూర్ 2357, సాధుల్ నగర్ 2038, ఎల్లమ్మ గూడ 1859, చింతలచెరువు 3071, నాగారం 2348 ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు మరియు పూర్తి వివరాలు అధికారులు ఇప్పటికే సిద్ధంగా చేసి ఉంచారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడమే తర్వాయి రిజర్వేషన్లు ఖరారు అయితే అనంతరం ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ జారీచేయమనుంది.

## తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసింది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట అమరులు, సిద్దిపేట మొదటి ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి విగ్రహానికి సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం 17 వరకు నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటవారోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. గురువారం ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు 17 వరకు నిర్వహించడం జరుగుతుందని వార్సోవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని తెలిపారు. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా చేసిన పోరాటమే సాయుధ పోరాటమని ఇది నిజమైన చరిత్ర అని వక్రీకరిస్తే బిజెపి నేతలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటు వారి పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమ్ముల భాస్కర్, కిష్టపురం లక్ష్మన్, జేరిపోతుల జనార్ధన్, గజభీంకర్ బన్సీలాల్, మిట్టపల్లి సుధాకర్, పిట్ల మల్లేశం, బొజ్జపురి రాజు, కనకరాజు, బిక్షపతి, రవి, నర్సింహులు, రాజు, భరత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ◆ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక

**మెదక్ టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

గురువారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర హాస్టల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల పాలిటెక్నిక్ కాలేజ్‌ను భారీ వర్షం కారణంగా వరద నీరు చేరిన పరిసరాలను గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు మూడురోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు స్వీయ రక్షణ పాటించాలని, గతంలో కట్టిన వసతి గృహం, కళాశాలలో లోతట్టులో ఉండటం వల్ల అధికంగా వర్షపు నీరు చేరుతుందని, దీనికి శాశ్వత పరిష్కారం ఆలోచించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ల లైన్ కాజ్వేలు, బ్రిడ్జిలు, వరద ప్రవాహ ఉధృతితో ప్రవహించేటప్పుడు దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ సమన్వయంతో ప్రజలను అప్రమత్తం చేస్తారన్నారు. గతంలో జిల్లాలకు కురిసిన భారీ వర్షాలు వరదల వలన దెబ్బతిన్న చెరువులు, కాజ్వే, బ్రిడ్జిలను తాత్కాలిక మరమ్మతుల ద్వారా పునరుద్ధరించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రకృతి విపత్తు ఆకస్మికంగా జరిగిందని అధికారులు ప్రజలను రక్షించడానికి సమర్ధవంతంగాపనిచేశారన్నారు. ఎటువంటి విపత్తులు వచ్చిన ఎదుర్కొనే విధంగా శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించడం జరిగిందని చెప్పారు. అధిక వర్షాలతో పాఠశాలలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని తెలిపారు. పాఠశాలలకు సంబంధించి శిథిలావస్థకు చేరి కూలిపోయినవాటిని గుర్తించి శాశ్వత పనులపై దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి మాధవి, షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ హాస్టల్ ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

# పెండింగ్ కేసులకు యాక్షన్ ఆఫ్ ప్లాన్ ఉండాలి

### జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్

**అమీన్ పూర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కేసులు, రికార్డులను తనిఖీ చేస్తూ... సుదీర్ఘ కాలం పెండింగ్‌కేసులకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సూచించారు. అధిక ఆస్తి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని చెప్పారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ కేటాయించిన పనిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే వర్టికల్ విభాగంలో ముందుకు వెళ్లగలం అన్నారు. సిటిజన్స్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారికి కనిపించే విధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా పోలీసుస్టేషన్‌కు వచ్చినవారితో మర్యాదగా మాట్లాడి సమస్యను విని సత్వర న్యాయానికి కృషి చేయాలని సూచించారు.

**పటాన్‌చెరు, అమీన్‌పూర్‌లలో అత్యధికంగా సైబర్ మోసాలు**

యువత అత్యాశతో ఆన్‌లైన్ బెట్టింగ్స్, గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్లు పన్నిన వలలో చిక్కి డబ్బుతోపాటు తనువు చాలిస్తున్నారని, సైబర్ నేరాలు జిల్లాలో అధికంగా పటాన్‌చెరు అమీన్‌పూర్ ప్రాంతాలలో జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో సోషల్ మీడియా ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించడం జరిగింది. ముఖ్యంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉద్యోగుల తాకిడి, స్కూల్స్, కళాశాల బస్సుల వలన అధిక ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని, దీనిని అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించడం జరిగింది.

**సిసి కెమెరాల ప్రాధాన్యత ప్రజలకు వివరించాలి...**

నేరాల నియంత్రణలో, ఛేదించడానికి ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకొనే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా షాపింగ్‌మాల్స్, షాప్స్, పెట్రోల్ పంపులులలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భనలో పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, అమీన్‌పూర్ సిఐ నరేష్, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.




అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

## ఆస్తుల కోసమే కుటుంబ తగాదాలు

### మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

**పాపన్నపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :**

పదేళ్లపాటు బంగారు తెలంగాణ పేరుతో కుటుంబం దోచుకొని ఆస్తుల కోసం కుటుంబ తగాదాలు మొదలయ్యాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గురువారం మండలపరిధిలోని కొత్తపల్లిలో సేవాపక్షం మండలస్థాయి కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.. సమావేశ అనంతరం ప్రజల నుండి ఆర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడే సమస్యలను పరిష్కరించారు .మరికొన్నిటిని తన బడ్జెట్ తో పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి అంటే డబ్బుతో కాదు ప్రజ లో ఉండి ప్రేమతో గెలవాలని సూచించారు...జనం గుండెల్లో చోటు సంపాదించిన వాడే నిజమైన నాయకుడు..పార్లమెంటు ఎన్నికల్లో తనను ఓడించేందుకు ప్రత్యర్థులు కోట్లు ఖర్చు చేసి ఓటమి పాలయ్యారని విషయాన్ని గుర్తు చేశారు..ప్రపంచంలో ఎన్నో దేశాల్లో నాయకుడు సరిగా లేక దేశాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు.. నరేంద్ర మోదీ 11 ఏళ్లపాలనలో దేశంలో 25కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. మండలంలో తొమ్మిది .గ్రామాల్లో సీసీ రోడ్లు,. 15 గ్రామాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు.మరిన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు.యువనాయకులు ప్రజల కు తెలిసేలాకేంద్ర పథకాలు వివరించాలన్నారు. మోదీ నాయకత్వంలో ప్రపంచం గర్వించేలా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు..గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించిన ఘనత మోదీదే అని పేర్కొన్నారు.సేవా పక్షం అనే పేరుతో సెప్టెంబరు 17నుంచి అక్టోబరు 2వరకు సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.కార్యకర్తలు తమకు తోచిన స్థాయిలో రక్తదానం, పేదలకు సరకులు పంపిణీ, రోగులకు పళ్లు, పేదలకు అన్నదాన శిబిరాలు నిర్వహించి మోదీపై అభిమానం చాటాలన్నారు. ప్రతి ఒక్కరు తల్లి పేరుపై ఒక మొక్క నాటి సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి స్వదేశీ వాడకాలు వాడి దేశాభివృద్ధికి సహకరించాలన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్ రావు

# మెదక్ పట్టణంలో భారీ వర్షం

- అత్యధికంగా 69 మి.మీ వర్షపాతం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- స్తంభించిన జనజీవనం
- జిల్లా ఎల్లో అలర్ట్..
- బయటకు రావద్దని అధికారుల సూచన

**మెదక్ టౌన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలో గురువారం ఉదయం కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. లోతట్టు కాలనీలైన గాంధీనగర్, సాయి నగర్ కాలనీ, ఇంద్రపురి కాలనీలు నీటి మునిగాయి. ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో పట్టణంలోని ప్రధాన రహదారులు రాందాస్ చౌరస్తా, జేఎన్‌రోడ్, మెదక్ హైదరాబాద్ రోడ్ నీటమునిగాయి. మెదక్ పట్టణంలో అత్యధికంగా 175మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

జిల్లాలో నమోదైన వర్షపాత వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ మండలం రాజ్‌పల్లి 85.3 మీ.మీ, పాతూర్ 80.8 మీ.మీ, హవేలీ ఘనపూర్ మండలం నాగపూర్ 64.5 మీ.మీ, సర్దన 31.8 మీ.మీ, కొల్చారం మండలం లో 57.0 మీ.మీ, రామంపేట మండలంలో 38.8 మీ.మీ వర్షపాతం నమోదయింది. జిల్లాలో ఎల్లో అలర్ట్ ఉందని అధికారులు ప్రజలకు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుంచి ప్రజలు బయటకు రావద్దని అధికారులు ఈ సందర్భంగా కోరారు.



జలమయమైన ప్రధాన రహదారులు



చెరువుని తలపిస్తున్న కళాశాల ఆవరణ



కలెక్టరేట్ ఎవోకు వినతిపత్రం అందజేస్తుననననిరుద్యోగులు

**జాబ్ క్యాలెండర్ విడదల చేయాలంటూ**

## కలెక్టరేట్ ఎదుట నిరుద్యోగుల ఆందోళన

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** గ్రూప్-1 పరీక్షను తిరిగి నిర్వహించాలని... జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో గురువారం జిల్లాశాఖ గ్రంథాలయం వద్ద, జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు.అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో ఏవో అబ్దుల్ రెహెమాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నిరుద్యోగ జెఎసి నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగులపై కాంగ్రెస్ మొండి వైఖరి విడనాడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీలను భర్తీ చేయాలన్నారు.కాంగ్రెస్ సర్కారు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ తన గోతిని తనే తీసుకుంటుందన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోలకు న్యాయం చేయాలని లేదంటే నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నిరుద్యోగ జెఎసి నాయకులు,నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.కాగా ఆందోళన చేపట్టిన నిరుద్యోగ జెఎసి నాయకులు, నిరుద్యోగులకు బిఆర్ఎస్వి సంఘీభావం ప్రకటించింది.

## సుదర్శన్ హాస్పిటల్ సీజ్ చేసిన అధికారులు

**కొండపాక, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** స్థాయికి మించి వైద్యం చేస్తూ ఒక బాలుడి మృతికి కారకుడైన సుదర్శన్ హాస్పిటల్‌ను వైద్యధికారులు గురువారం రెండవసారి సీజ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కుకునూరుపల్లిలో సుదర్శన్ హాస్పటల్ పేరుతో సుదర్శన్ అనే వ్యక్తి అర్హతలేకున్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఒక బాలుడికి డెంగ్యూ వ్యాధి సోకడంతో అది గుర్తించని ఆయన తెలిసి తెలియక వైద్యం చేయడంతో 10 రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కె.హైమావతి అదేశాలతో డిఎం అండ్ హెచ్ఓ ధన్‌రాజు సుదర్శన్ హాస్పిటల్‌ను వెంటనే సీజ్ చేశారు. సదరు ఆర్ఎంపి వైద్యుడు సదర్శన్ అధికారులు సీజ్ చేసిన రెండవ రోజే హాస్పిటల్ వెనకవైపు నుండి తిరిగి వైద్యం చేయడం ప్రారంభించాడని పత్రికల్లో వార్తలు రావడంతో అధికారులు స్పందించి తిరిగి గురువారం సుదర్శన్ హాస్పిటల్ వెనకవైపు నుండి తనవద్దకు వచ్చే రోగులకు యధావిధిగా వైద్యం చేస్తున్న వెకన వైపు ద్వారంను, దాని వెనకల ఉన్న మరో గదిని సైతం డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ శ్రీనివాస్ సీజ్ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ కలెక్టర్ అదేశాలను, డిఎంఅండ్‌హెచ్ఓ అదేశాలను సెతం లెక్క చేయకుండా వ్యవహరించడం చట్ట విరుద్ధమన్నారు. వచ్చిరాని వైద్యంతో హయ్యర్ అంటిబయాటిక్స్ ఇస్తు, ఎక్కువగా పెయిన్ కిల్లర్ మందులను వాడుతున్నడని అగ్రహం వ్యక్తం చేశారు. తిరిగి వైద్యం చేసై మరో కేసు పెడతామన్నారు. ఇప్పటి వరకు అయనపై కేసును కూడా నమోదు చేయించామని తెలిపారు. అయన వెంట సిహెచ్ఓ రవీందర్‌రెడ్డి, అర్ఐ సత్యనారాయణ, హెచ్ఈఓ ప్రేమ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండు గంజాయి రవాణా కేసులో వ్యక్తికి 5 ఏళ్ల జైలుశిక్ష, రూ. 25 వేల జరిమానా

**సంగారెడ్డి మున్సిపాలిటీ సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

ఎండు గంజాయి అక్రమంగా సరఫరా చేస్తున్న వ్యక్తికి అదనపు జిల్లా మరియు సెషన్ జడ్జి ఐదు సంవత్సరాల జైలుశిక్ష, రూ. 25 వేల జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చిందని సంగారెడ్డి ఎక్సైజ్ ఎస్‌హెచ్ఓ(సిఐ) ఎండి నజీర్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం, పెద్ద చెల్మెడ గ్రామానికి చెందిన గుండాల మల్లేశం పై 2021 సంవత్సరంలో కేసు నమోదు కాక తీర్పు వెలువడిందని ఎస్ హెచ్ ఓ నజీర్ పాష అన్నారు. ఈ కేసును మెదక్ ఇన్ఫోర్స్మెంట్ టీమ్ నమోదు చేయగా,పి అండ్ ఇ సంగారెడ్డి చార్జిషీట్ దాఖలు చేసిందని ఆయన తెలిపారు. కానిస్టేబుల్ సిహెచ్ రాములు కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

**దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న**

## నలుగురు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్ : ఎస్ఐ

**అక్కన్నపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** అంతర్ జిల్లా దొంగతనాలు చేస్తున్న నలుగురు వ్యక్తులను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. హుజూర్‌నగర్ శ్రీనగర్ కాలనీకి చెందిన మామిడి గోపి(26), సూర్యపేట నేరుడుచర్లకు చెందిన జాదవ్ గణేష్(23),మామిడి నాగమణి(24), జాదవ్ శిరీష(21) పోలీసుస్టేషన్ పరిధిలోని జనగామ ఎక్స్‌రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి ఆటోలో పారిపోవడానికి ప్రయత్నించగా అదుపులోకి తీసుకొని విచారించగా 4 గుళ్లల్లో దొంగతనాలు చేసినట్లు అంగీకరించారని ఎస్ఐ ప్రశాంత్ వివరించారు. అక్కన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలోని చౌటపల్లి పెద్దమ్మ టెంపుల్‌లో గుడిగంటలు, ముక్కుపుడక, అమ్మవారి సిల్వర్ పట్టీలు, గౌరవెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో క్రీడ సామాగ్రి కిట్, 6 సిసి కెమెరాలు దొంగిలించినట్లు తెలిపారు. వర్ధన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలోని ఏళ్లందలో రాజరాజేశ్వరీ దేవాలయం తాళం పగలగొట్టి హుండీ డబ్బులు దొంగిలించారని తెలిపారు. ఖానాపూర్ స్టేషన్ పరిధిలోని ధర్మరావుపేటలో రామలింగేశ్వర స్వామి గుడి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు వివరించారు. మామిడి గోపి, జాదవ్ గణేష్‌లపై వరంగల్, ఖమ్మం, నల్గొండ, సిదిపేట జిల్లాలలో 25 కేసులలో అరెస్టయి జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. దొంగల నుంచి రెండు గుడి వెండి గంటలు, బంగారు ముక్కుపుడక, వెండి అమ్మవారి పట్టీలు, నగదు రూ.4 వేలు, ఆటో,2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ప్రశాంత్ వివరించారు.




వివరాలను అందిస్తున్న ఎస్ఐ ప్రశాంత్

## అంబులెన్స్‌ను 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలి

### -ఈఎంఆర్ఐ హెచ్ఆర్ స్టేట్ హెడ్ కిరణ్ కిషోర్



అంబులెన్స్ పనితీరును పరిశీలిస్తున్న కిరణ్ కిషోర్

**పెద్దేముల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**

అంబులెన్స్ ను 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంచి వారికి సేవలు అందించాలని తెలంగాణ ఈఎంఆర్ఐసంస్థ హెచ్ఆర్ హెడ్ కిరన్ కిషార్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్, 102 అమ్మఒడి, మోబైల్ వెటర్నటి అంబులెన్స్ నుఆకస్మికంగా తనిఖీ చేసి, అంబులెన్స్ లో ఉండే పరికరాలు వాటి పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కిరన్ కిషోర్ మాట్లాడుతూ అంబులెన్స్ లోతగిన మందులను నిల్వ ఉంచుకొని అత్యవసర పరిస్థితులలో ప్రాథమిక చికిత్స అందించాలని అన్నారు. సకాలంలో మందులు వినియోగించే ప్రజలకు తగినసేవలను అందించాలని అన్నారు. ప్రజలను సురక్షితంగా వారి గమ్యానికి చేర్చేందుకు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మందుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా ఈఎంఈ అబ్దుల్ రహీమ్, అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం




**మంచాల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** మంచాల మండలంలో ఘనంగా గురుపూజోత్స వం నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఎల్లమ్మ తండా,పలు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మల్లికార్జున్, ఐలయ్య, పద్మరాణి, జ్యోతి,తిరుమల గార్లను ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా మండల విద్యాధికారి రాందాస్ సమక్షంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ టీచర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, పద్మ,మాజీ జెడ్పిటిసి,హూన నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, సి.ఆర్.పి లు జగదీష్, గిరీష్ పాఠశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అటవీశాఖ అమరవీరులకు ఘననివాళి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్

**వికారాబాద్, సెప్టెంబర్11, ప్రభాతవార్త :** అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినోత్స వం సందర్భంగా గురువారం జిల్లా అటవీ శాఖ ఆద్వర్యంలో అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ నివాళ్ళు అర్పించారు. అనంతరం వికారాబాద్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు రేంజ్ ల రేంజ్ ఆఫీసర్స్, సెక్షన్ ఆఫీసర్స్, బీట్ ఆఫీసర్స్ అమరవీరులకు నివాళులర్పించారు. తర్వాత జిల్లా స్థాయి సమావేశంలో భాగంగా ప్లాంటేషన్ కంప్లీట్ అయిన తర్వాత జిల్లాలోని వివిధ నర్స రీలలో మిగిలి ఉన్నటువంటి మొక్కల నిర్వహణ, ఆ మొక్కలు కాపాడడం గురించి చర్చించడం జరిగింది. వర్షాలు ఇంకా కురుస్తున్నందున అవె న్యూ ప్లాంటేషన్ కి అ నువైన ప్రాంతాల ు గుర్తించి ప్లాంటేషన్ చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సి ందిగా తెలియజేయడం జరిగిందన్నారు. అటవీ శాఖకు చెందిన వివిధ అంశాల ు కూలంకుషంగా చర్చించి తగు సూచనలు జేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ రేంజ్ ఆఫీసర్ కే.శ్యాంకుమార్, ధారూర్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్, తాండూరు రేంజ్ ఆఫీసర్ శ్రీదేవి సరస్వతి, పరిగి రేంజ్ ఆఫీసర్ ప్రతిమ, కొడంగల్ రేంజ్ ఆఫీసర్ సవిత సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన అప్పం ఋషిశ్రీ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన అప్పం శ్రీను కుటుంబసభ్యులు

**ఆమనగల్లు, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** ఆమనగల్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు అప్పం శ్రీను గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అప్పం శ్రీను కూతురు ఋషిశ్రీ ఉన్నత చదువుల కొరకు ఇంగ్లాండ్ వెళుతున్నారు. ఈమేరకు ముఖ్యమంత్రి ఆశీస్సు లు తీసుకునేందుకు అప్పం శ్రీను తన కుటుంబసభ్యులతో కలిసి సీఎం నివాసంలో కలుసుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఉన్నత లక్ష్యం చేరుకుని సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఋషిశ్రీని ఆశీర్వదించినట్లు అప్పం శ్రీను హర్షం వ్యక్తం చేశారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**కేశంపేట సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చునని గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరీశ్వర్ రెడ్డి అన్నారు.బుధవారం కేశంపేట మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కేశంపేట కిసాన్ ఆగ్రోస్ ఏజెన్సీస్ నిర్వాహకులను కోరినట్లు తెలిపారు. ఆగ్రోస్ నిర్వాహకులు వెంటనే స్పందించి 12 వేల రూపాయల విలువ గల సోలార్ సిసి కెమెర గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ కు అందజేశారు.ఈ కెమెర గ్రామ గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, నర్సింహారెడ్డి, సోప్పరి జంగయ్య,గ్యార సురేష్ ,బర్కం లలిత, సోప్పరి సత్యం, సుధాకర్, చింటు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

**చేవెళ్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండలం సింగప్పగూడ గ్రామంలో 30 లక్షల రూపాలయతో సిసి రోడ్లు,5 లక్షల రూపాయలతో స్ట్రీట్ లైట్స్ లకు, ఎన్కేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాలయలతో సిసి రోడ్లు 10 లక్షల రూపాలయతో హైమాక్స్ లైట్స్ లకు, ఈర్లపల్లి గ్రామంలో 40 లక్షల రూపాలయతో సిసి రోడ్లు, 5 లక్షల రూపాలయతో స్ట్రీట్ లైట్స్,10 లక్షల రూపాయలతో హైమాక్స్ లైట్స్ లకు, చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్‌లో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్డుకు, పామెన గ్రామంలో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, 30 లక్షల రూపాయలతో ఫార్మెషన్ రోడ్డుకు, చేవెళ్ల పట్టణ కేంద్రంలో కోటి రూపయాలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం ఎన్ని నిధులైన మంజూరు చేస్తామన్నారు. మొదటి విడతగా నిధులు మంజూరైన గ్రామాలల్లో చేపట్టే పనులకు శంఖుస్థాపన చేశామన్నారు.త్వరలో రెండవ విడుత మంజూరు కానున్న నిధులతో మరిన్ని గ్రామాలకు నిధులు అందజేస్తామన్నారు. గ్రామాలల్లో ప్రతి కాలనీల్లో సిసి రోడ్లను వెసి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపల్‌ను అదర్శ మున్సిపాలిటి గా మర్చాడం కోసం ఎన్ని నిధులైన మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశం, కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర క్యాంపెయినింగ్ కమిటి జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్య గౌడ్,వైస్ చైర్మన్ బి.రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు,జెఎల్ఆర్, మాజీ ఎంపిటిసిలు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,గుండాలరాములు,మాజీ సర్పంచులు జనార్దన్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,మోహన్‌రెడ్డి,పడాల ప్రభాకర్,రమేష్ గౌడ్, బండారి శైలజ ఆగిరెడ్డి,కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు వీరేందర్‌రెడ్డి,చేవెళ్ల మున్సిపల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి,నత్తి క్రిష్ణారెడ్డి,కనకమామిడి మల్లారెడ్డి, ఆగిరెడ్డి, మదుసూదన్‌గుప్తా,ఎండి ఆలీ,రవీందర్, నరేందర్‌గౌడ్, మోసీన్, ఊమర్,బక్కరెడ్డి యాదిరెడ్డి,బీర్ల గణేష్,దండు సత్తి,గుత్తి మల్లేష్, బండారి శ్రీకాంత్‌రెడ్డి, గుత్తి నర్సింలు,తాళ్ల కిరణ్‌గౌడ్, పోట్ట దయాకర్, గుడిపల్లి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య, ముడిమ్యాల సహాకర సంఘం డైరెక్టర్ మల్లేష్, కోనగట్టు శివాలయం అభివృద్ధి కమిటి సభ్యులు పోట్ట ప్రశాంత్,సున్నపు మాణిక్యం, శ్రీనివాస్,తలారి క్రిష్ణా, అంకన్నోళ్ల వెంకటేష్,పూజారి సురేష్‌కుమార్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్లలోని మల్లికార్జున కాలనీలో సిసి పనులకు శంఖుస్థాపన చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## ఆహార భద్రతా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి

### -రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్11, ప్రభాతవార్త ః**

ప్రజల హక్కుల ు కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అదేవిధంగా ఆహార భద్రతా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలుపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ సభ్యులు భారతి, శారద, ఆనంద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని వివిధ శాఖలు ఇచ్చిన నివేదికలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,ఆహార భద్రత చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. హక్కుదారులకు ఎలాంటి భంగం కలగకుండా న్యాయం చేకూర్చే విధంగా కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు చౌక ధర దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం తూనికల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద ఫిర్యాదుల పట్టిక, అధికారుల ఫోన్ నెంబర్లు, పనిచేసే వేళలు సూచించే విధంగా ఫ్లెక్సీలు ప్రదర్శించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, అంగన్వాడీలలో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, రోజువారి మె నూ పట్టిక ను ప్రదర్శింపజేయాలని ఆయన తెలిపారు. విద్యా, నిఘా కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహార తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, పౌష్టిక ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టాలని చైర్మన్ సూచించారు.ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేసే ఆహార భద్రత ను పకడ్బద్దిగా నిర్వహించాలని ఆయన సూచించారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఆహార భద్రత చట్టంపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అంగన్వాడీలలో మాతా శిశువులకు పౌష్టిక ఆహారాన్ని ఖచ్చితంగా అందించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషన్ చైర్మన్ తెలిపారు. చిన్న చిన్న పొరపాట్ల ు సరిదిద్దుకొని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్ , ఆర్డీఓ వాసు చంద్ర, డిఆర్డిఏ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, డిఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిఇఓ రేణుక దేవి, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

## యూరియా కోసం తహసీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి

**వికారాబాద్, సెప్టెంబర్11, ప్రభాతవార్త ః** భారతీయ జనతా పార్టీ వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని రైతులకు వెంటనే యూరియా ను సరఫరా చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్స రాలు దాటిందని, ఏ ఒక్కరోజు కూడా రైతులు ఇబ్బంది పడకుండా సకాలం లో యూరియ దొరికిందని, రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనం వలన దళారులంతా కలిసి బ్లాక్ మార్కెట్ కి తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు. ముందస్తు ప్రణాళిక వేసుకోకుండా ఈ రోజు పంట చేయికి వచ్చే సమయానికి రైతుకు యూరియ సరఫరా చేయకపోతే రైతులు చాలా నష్టపోతారు గతంలో 2004 నుండి 2014 యూపీఏ ప్రభుత్వ హయాంలో కూడా రైతులు రసాయనిక ఎరువుల గురించి నానా ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఒకసంవత్సరంలోనే రసాయనిక ఎరువుల గురించి ఇబ్బంది ప్రారంభం అయిందని, రుణ మాఫీ, రైతు బంధు విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. భారీ వర్షాల కారణంగా నష్టపోతున్న రైతులను ఆదుకోక పోగా, రసాయనిక ఎరువుల విషయంలో సరైన చర్యలు తీసుకోకుండా రైతుల ను ఇబ్బందుల పాలు చేస్తుందని మండిప డ్డారు. రైతులకు వెంటనే రసాయనిక ఎరువులను అందుబాటులో ఉంచాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులకు అండగా ఉంటామని,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ సమస్య ను పరిష్కరించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థంభింప చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి ప్రవీణ్, శక్తి కేంద్ర ఇంచార్జ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

## యూరియా లారీని అడ్డుకున్న రైతన్నలు

### -బార్వాద్ రైతు వేదికలో గంటపైగా రాస్తారోకో

### -అధికారులను నిలదిస్తున్న రైతులు



బార్వాద్ రైతు వేదిక వద్ద యూరియా బస్తాల కోసం అధికారులను నిలదిస్తున్న రైతన్నలు,

**కోట్‌పల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త;** యూరియా కోసం రైతులు ఇక్కట్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని. బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్ గురువారం నాడు రైతన్నాలకు మద్దతుగా కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ రైతు వేదికల వద్ద రైతులు క్యూలైన్లలో నిలబడే పరిస్థితి ఏంటిదని రైతులు అధికారులను నిలదిశారు. యూరియా టోకెన్ల కోసం బారులు తీరుతున్నారని అయన మండిపడ్డారు. వ్యవసాయ పంట పోల్లాలకు యూరియా వేదం అంటే రెండు బస్తాలు ఇస్తే ఎలా సరిపోతుందని అధికారులపై రైతన్నలు కన్నెర చేస్తే ఎలా ఉంటుందో తెలుసా అని అధికారులను నిలదిశారు. యూరియా లోడుతో వచ్చిన లారీపై రైతులు ఎక్కి రాస్తారోకో చేసి యూరియా లారీని అడ్డుకున్నారు. ఒక్కో రైతుకు కనీసం 10, బస్తాల యూరియా అవసరం ఉంటే ఒకొక్క బస్తా లేదా రెండు బస్తాలు ఇస్తే ఎలా అని రైతన్నాలతో కలిసి అధికారులను నిలదీసి లారీ అడ్డుకున్నారు.దింతో పోలీసులు నచ్చచెప్పి లారీపై ఉన్నరైతన్నలు కిందికి దించారు. ఇప్పటికైన ప్రభుత్వం రైతులకు సరిపడ్డ యూరియా ఇచ్చి రైతులను అదుకోవాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదు

### -ఎస్పి నారాయణరెడ్డి



కోటపల్లి ప్రాజెక్టు అలుగు ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

**ధారూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి సూచించారు. గురువారం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురామ్ తో కలిసి నాగసమందర్ వెళ్లే బ్రిడ్జ్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల ు ఎస్పీ ఆదేశించారు. వాగు పరిసర ప్రాంతాల్లో ఎవరూ వెళ్లకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగు, కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని కోరారు. వీరితోపాటు ధారూర్ ఎస్సై సున్నం రాఘవేందర్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



**పరిగి /కుల్కచర్ల సెప్టెంబర్11 ప్రభాతవార్త**

కొన్ని రోజుల తరబడి యూరియా కొరకు ఎదురు చూస్తున్నామని,సరిపడా యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలంటూ వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండలం లోని ప్రధాన చౌరస్తాలో రైతులు రోడ్డుపై భైఠాయించారు..గంటల తరబడి లైన్లో వేచి ఉన్నా పట్టాపుస్తకంపై ఒకే బస్తా ఇస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. పోలీసుల జోక్యంతో రైతులు ఆంధోళనను విరమించారు.. పంటలకు సరియైన దిగుబడి వస్తుందో లేదోనన్న ఆంధోళనలో ఉన్నామని, యూరియా కృత్రిమ కొరత వల్ల రైతు వేసిన పంటలకు నష్టం కలుగుతుందన్నారు.. సరిపడా యూరియా ఉందని అధికారులు తెలుపుతున్నా, మాకెలాంటి బస్తాలు అందించట్లేదని , తెల్లవారకముందే దుకాణాల ముందు పడిగాపులు కాస్తున్నామని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...నిల్వలున్నాయని జిల్లా అధికారులు చెప్తున్న జిల్లాలో ఏ దుకాణం ముందు చూసినా రైతన్నల క్యూ లైన్లే దర్శనమిస్తున్నాయి.. పలు చోట్ల ఎకరాలెన్నిఉన్నా ఒకే బస్తా అందిస్తున్నారని, కొన్ని చోట్ల టోకెన్ల ద్వారా యూరియా బస్తాలను ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు.జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు యూరియా కొరకు అధికారులు,పోలీసుల కాళ్ల మొక్కుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా, అధికార యంత్రాంగం ఏమాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని విపక్షాలు మండిపడుతున్నాయి..

## ఎమ్మెల్యే కాలే యాదయ్యపై నాడు విమర్శలు..నేడు ప్రశంసలు

### -గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ యాదగిరి

**చేవెళ్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై నాడు విమర్శిలు చేసిన నాయకలే నేడు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి ఆరోపించారు. గురువారం చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రోడ్లను మంజూరు చేయాలని గతంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను తీసుకువెళ్లి చూపించామని, చేవెళ్ల మండల కేంద్రంలోని రోడ్ల పరిస్దితిని చూసిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెంటనే స్పందించి సిసి రోడ్లను మంజూరు చేస్తామని హమి ఇచ్చారు. సిసి రోడ్లను పరిశిలించి సిసి రోడ్లను మంజూరు చేస్తామని ప్రకటించిన మరుసటి రోజునే చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కొందరు నాయకులు ప్రభుత్వం వద్ద డబ్బులులేవు, ఏమ్మెల్యే యాదయ్య ఎక్కడి నుండి మంజూరు చేయిస్తాడంటూ నాడు విమర్శించారు. చూసి పోకడనే కాని రోడ్లు మాత్రం మంజూరు కావవని కాలనీ వాసుల ముందు చులకనగా మాట్లాడిని నాయకులే నేడు సిసి రోడ్డు మంజురు చేసి సిసి రోడ్ల నిర్మాణం పనులకు శంఖుస్థాపనలో కార్యక్రమంలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య చుట్టు తీరుగుతున్నారన్నారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య రోడ్లను మంజూరు చేయడని గతంలో విమర్శలు చేసిన నేతుల నేడు చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య కృషి వల్లనే సిసి రోడ్లు పనులు మంజూరు అయ్యాయని ప్రశంసలు కురిపించడం అశ్చర్యంగా ఉందన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై కపట ప్రేమను ప్రదర్శిస్తు ఆయన చుట్టు ప్రదక్షణలు చేస్తుండటంతో స్దానికంగా చర్చాంశనీయంగా మారిందన్నారు.చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని, అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఆయనకు ప్రజలు గుణపడి ఉన్నారన్నారు.

## సంక్షేమ పథకాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : రాచర్ల వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

**యాచారం,సెప్టెంబర్11, ప్రభాతవార్త :**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రము లోని డి ఎస్ ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాచర్ల వెంకటేశ్వర్లు, బీలకంటి చంద్రశేఖర్ రెడ్డి, కోదవకంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల వెంకటరెడ్డి, అరవింద్ నాయక్ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షాన నిలుస్తూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు పింఛన్లు అందిస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అమలు కాని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు పేదవారికల నెరవేరింది అన్నారు. సంక్షేమ పథకాలు అన్ని సరైన రీతులో అర్హులైన వారికే లబ్ధి చేకూరిందని ఎక్కడ అవకతంకలు జరగలేదని పార్టీలకతీతంగా నిరుపేదలకే అందాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జ రామకృష్ణ దెంది రామ్ రెడ్డి నాయన సుదర్శన్ రెడ్డి ముత్యాల వెంకటరెడ్డి ముచ్చర్ల సంపత్ కుమార్ వరికుప్పల సుధాకర్ పొలమును రామకృష్ణ అరవింద్ నాయక్ దూస రమేష్ రాజశేఖర్ రెడ్డి మస్కు ఈశ్వర్ వెంకట్ రెడ్డి, గులాం అక్బర్ వరికుప్ప ల తిరుమలేష్, డైరెక్టర్లు మల్ రెడ్డి లక్ష్మయ్య ఐలయ్య, మదర్ డైరీ డైరెక్టర్ జంగయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు జయప్రకాష్, అఖిల్, గొట్ట మహేష్ మన్యం అజయ్, కందుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## ఉధృతంగా ప్రవహిస్తున్న జైరాంతాండా వాగు

### -నిలిచిపోయిన రాకపోకలు

### - ఇబ్బందులు పడిన విద్యార్థులు



వాగు ప్రవహించడంతో ఆగిపోయిన విద్యార్థులు

**పెద్దేముల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం హన్మాపూర్ - జిన్గుర్తి మార్గములో జైరాంతాండా సమీపంలో గల వాగు ఉద్రిక్తంగా ప్రవహించడంతో సంకిరెడ్డిపల్లి, ధారునివాగుతాండా, ఒంటిమామిడితాండా, జైరాంతాండా వాసులు ఇబ్బందులు పడ్డారు. వాగు ఉద్రిక్తంగాప్రవహించడంతో ముఖ్యంగా పాఠశాలకు వెళ్ళె విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇబ్బందులు తలెత్తకుండా ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డి దయతలిచి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేష్ కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలో సంగెం గ్రామానికి చెందిన కడారి నర్సమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఆమె, మృతురాలు నర్సమ్మ కుటుంబ సభ్యులకు మాజీ జడ్పిటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి 5000 వేల రూపాయలు కాంగ్రెస్ నాయకుల ద్వార అందజేసి, మృతురాలు కుటుంబనికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలపారు.ఈ కార్యక్రమంలో ఎండీ ఇబ్రహిం,కుమ్మరి నవీన్,మంగలి మల్లేష్, కడారి మహేందర్, చాకలి రామచంద్రియ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ

### తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను
## విజయవంతం చేయండి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):** ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్స వాలను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ, పట్టణ కార్యదర్శి స్వర్గం రాజేశం, సహాయ కార్యదర్శి కానుగుల రమణాకర్ కోరారు. ఇందులో భాగంగా జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో కామ్రేడ్ కుమ్మరి భీమయ్య సంస్మరణ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కోనంనేని సాంబశివ రావు, జిల్లా కార్యదర్శి మంద పవన్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బట్టు దయానందరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. కార్మికులు, కర్షకులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కామారెడ్డి సభతో కాంగ్రెస్ సత్తా చాటాలి
### డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి


మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు నర్సా రెడ్డి

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** కామారెడ్డిలో నిర్వహించే సభతో కాంగ్రెస్ పార్టీ సత్తాను మరోసారి చాటి చెప్పాలని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుట నర్సా రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాయలంలో గురువారం నిర్వహించిన సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 15న కామారెడ్డిలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో బిసిల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చట్టం తేస్తే దానిని కేంద్రంలోని బిజెపి సర్కారు అడ్డుకుంటుందన్నారు. గతంలో బిసి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలుపుకోవడానికి కట్టుబడి ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు కావాలనే రాష్ట్రానికి రావాల్సిన యూరియను సకాలంలో సరఫరా చేయకుండా యూరియా కొరత సృష్టించి కాంగ్రెస్ సర్కార్‌ను బదనం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర సర్కార్ నిర్లక్ష్యం మూలంగా యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయినప్పటికి కేంద్ర సర్కారు పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, జిల్లా ఆర్టీఏ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, పార్టీ నాయకులు మంద పాండు, నాయిని నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం


అమరుల కుటుంబీకులను సత్కరించిన అధికారులు

**మెదక్ టౌన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో గల అమరవీరుల స్తూపం వద్ద డిఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అమరవీరులకు నివాళులర్పించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన సిబ్బంది కుటుంబ సభ్యులను సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఫారెస్ట్ రేంజ్ అధికారి మనోజ్ కుమార్, అంబర్ సింగ్, అరవింద్ అటవీ అధికారుల సంఘం అధ్యక్షుడు టి కృష్ణమూర్తి అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని నగర్ సొసైటీ నూతన కార్యవర్గం


నూతన కార్యవర్గం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రియదర్శినినగర్ సొసైటీ నూతనకార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంతోష్‌కుమార్, గౌరవాధ్యక్షులుగా ఇస్తారిగల్ల ఎల్లం, ప్రధాన కార్యదర్శిగా వెంకటస్వామిగౌడ్, ఉపాధ్యక్షులుగా నరేందర్‌రెడ్డి, కోశాధికారిగా కుమార్‌స్వామి, సహాయ కార్యదర్శిగా భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా మహేందర్, శ్రీనివాస్, చందు, కృష్ణ, మోహన్, నాగరాజులను ఎన్నుకున్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి
### ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):** ఈనెల 12వ తేదీ శుక్రవారం గజ్వేల్‌లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని చెప్పారు. యువతీ, యువకులు, సేవా దృక్పథం ఉన్న కార్యకర్తలు, సామాజిక సేవ కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు, అధికారులు, అనధికారులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ హాజరవుతున్నట్లు తెలిపారు.

## ఎస్ఐ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

**చిన్నకోడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** ఫొటో, వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ సైఫ్‌అలీ గురువారం చిన్నకోడూరులో ఈనెల 19,20,21 తేదీలలో హైదారాబాద్‌లో నిర్వహించనున్న ఫోటోట్రేడ్ ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎర్ర శంకర్, గౌరిశెట్టి భాస్కర్, గౌరిశెట్టి శివ, ఎర్ర నర్సయ్య, బండి కనకయ్య, తాళ్లపల్లి స్వామి, నాయిని శ్రీనివాస్, బబ్బురు రవి పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఐ సైఫ్ అలీ

# యూరియా ఇవ్వాలని రైతుల రాస్తారోకో

### జాతీయ రహదారిపై గంటపాటు ఎక్కడికక్కడే నిలిచిపోయిన వాహనాలు

**చేర్యాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** గల్లికో బెల్టు షాప్ ఉండి ఎప్పుడుపడితేఅప్పుడు మద్యం దొరుకుతుంది కాని అన్నం పెట్టే రైతులకు యూరియా ఎందుకు ఇవ్వడం లేదని మద్యం వద్దు...యూరియా ముద్దు అంటూ నినాదాలు చేస్తూ రైతులు జనగామ, సిద్దిపేట జాతీయ రహదారిపై పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. బుధవారం ఒక్కొక్క రైతుకు రెండు యూరియా బస్తాలు ఇస్తామని చెప్పడంతో గురువారం ఉదయాన్నే చేర్యాలలోని రైతు వేదిక వద్దకు చేరుకుని వ్యవసాయ అధికారులను అడగగా తాము ఒక్కటే ఇస్తామనటంతో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. దీంతో గంటపాటు ఎక్కడికక్కడే వాహనాల నిలిచిపోయాయి. గొడ్డు, గోదలను వదులుకుని యూరియా కోసం రైతువేదికల వద్ద రోజంతా నిలబడ్డా తమకు ఒక్క బస్తా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టోకెన్లు దొరికిన ఫర్టిలైజర్ షాపుల యజమానులు కొంత మందికే ఇచ్చి బస్తాలు అయిపోయాయని తెలుపుతున్నారన్నారు. అంతే కాకుండా సొసైటీ రేటు ఒక బస్తాకి రూ.270 ఉంటే కొంత మంది ఫర్టిలైజర్ దుకాణాదారులు యూరియాను తప్పుదోవ పట్టించి బయట రూ. 400 అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

**వ్యవసాయాధికారుల ఆంక్షలతో ఇబ్బంది పడుతున్నాం...**

మండల వ్యవసాయాధికారుల ఆంక్షల, వైఖరితో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆరోపించారు.

పట్టాపాసు పుస్తకం, ఆధార్‌కార్డు ఉన్నవారు మాత్రమే క్యూలో ఉండాలని, అలా కాదని కుటుంబ సభ్యుల్లో ఎవరున్నా అధికారులు టోకెన్లు ఇవ్వడం లేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. బడాబాబులకు ఇంటివద్దకే యూరియా వస్తుంది కాని చిన్న సన్నకారు రైతులమైన మాకు రోజంతా క్యూలో నిలబడ్డా యూరియా ఇవ్వడం లేదని తెలిపారు. తహసీల్దార్ దిలీప్‌కుమార్, సిఐ శ్రీను రైతులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపచేశారు.


యూరియా కోసం జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

# మానసికోల్లాసానికి క్రీడలు అవసరం

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, సెప్టెంబరు, 11 ప్రభాతవార్త:** మానసికోల్లాసానికి క్రీడలు అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం 69వ ఎస్‌జిఎఫ్ సంగారెడ్డి జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్, సెలక్షన్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముందుగా ఎస్‌జిఎఫ్ పోటీలను నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిర్వహించినందుకు ఎస్‌జిఎఫ్ పోటీల నిర్వహణ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్‌జిఎఫ్ పోటీల్లో మొత్తం జిల్లాలో 28 మండలాలు పాల్గొంటున్నాయి. ప్రస్తుతానికి 27 మండలాలు నారాయణఖేడ్‌కి వచ్చాయని మిగిలిన ఒకమండలం త్వరలోనే పోటీలో పాల్గొంటుందన్నారు. నారా యణ ఖేడ్ నియోజకవర్గానికి ఇండోర్, అవుడోర్ స్టేడియం కూడా మంజూరయ్యే స్టేజిలో ఉందని త్వరలో ఇండోర్, అవుడోర్ స్టేడియం ఏర్పాటుచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. క్రీడల కోసం వర్షాన్ని లెక్కచేయకుండా ఉత్సాహంతో పాల్గొన్నందుకు విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే వాలీబాల్ విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో పాల్గొని వాలీబాల్ పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ఎస్‌జిఎఫ్ సంగారెడ్డి జిల్లా ఇంచార్జి శ్రీవివాస్, వినోద్‌పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ మాజీ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు, అశోక్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్, శంకర్‌ముదిరాజ్, షారూఖన్ యూత్ కాంగ్రెస్‌నాయకులు, పవన్ యూత్‌కాంగ్రెస్ నాయకులు, కిషన్‌నాయక్, వెంకట్‌నాయక్, జై పాల్ మాజీ ఉపసర్పంచ్, వ్యాయామ ఉపాధ్యాయులు సంగ్రామ్, మారుతి, విట్టల్ తదితర ముఖ్యనాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## ఎల్ఓసి అందజేసిన యువనేత

**నారాయణఖేడ్, సెప్టెంబరు ప్రభాతార్త :** నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల్ గ్రామానికి చెందిన దుబాసి గంగామణి పండరినాథ్ అత్యవసర చికిత్స నిమిత్తం జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ఆదేశాల మేరకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.2,00,000ల ఎల్‌ఓసి చెక్కును యువనేత సాగర్ శెట్కార్ గురువారం బాధితురాలికి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సిఎం సహాయనిధి ఫండ్ పేదలపాలిట వరంలాంటిదని తెలిపారు. వారితో సత్యనారాయణ, నాయకులు వున్నారు.

# డివిజన్ అభివృద్ధిపై సమీక్షించిన కార్పొరేటర్

### -అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశం


డివిజన్ అభివృద్ధిపై అధికారులతో సమీక్షిస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి తన నివాస గృహంలో అధికారులతో అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధూ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎల్ఐజి కాలనీలో వాటర్ డ్రైన్, మ్యాక్ సొసైటీ కాలనీలో కమ్యూనిటీ హాల్, ఈఎస్ఐ రోడ్డులో చైన్‌లింక్ మెష్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న బొంబాయి కాలనీ రైతుబజార్, మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ పనులను త్వరగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు. డివిజన్‌లో అభివృద్ధి పనుల కొరకు ప్రతిపాదనలు చేసి పంపాలని ఆదేశించారు. వర్షాలవల్ల దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇంజనీ రింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ దేవేందర్, ఏఈ ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి... ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన కలెక్టర్

**కోహెడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగళ్లపల్లి శివారులో 23 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ స్థలం చుట్టూ సర్వేచేసి హద్దులు వేయాలని తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులకు సరిపడేలా రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఎదిగే పిల్లలకు బలవర్థక ఆహారాన్ని అందించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువుల సరఫరాను పరిశీలించారు. మండంలోని అన్ని సంఘాలలో యూరియా అందుబాటులో ఉందన్నారు. రోజువారీగా యూరియా వస్తుందని రైతులు ఆధైర్య పడొద్దన్నారు. ఆమెవెంట అధికారులు పాల్గొన్నారు.


ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్...**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యంగా ఉన్న ప్రతి యువకుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గవర్నమెంట్ జనరల్ అసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఆమె ప్రారంభించి మాట్లాడారు. భవిష్యత్‌లో ప్రభుత్వ డిగ్రీ, మెడికల్ కళాశాలలోనూ నెలకోమారు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. అత్యవసరంలో పేదలకు అవసరపడే రక్తాన్ని ఉచితంగా అందించడానికే రక్తదాన శిబిరం నిర్వహించి రక్తాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని ల్యాబ్‌లో భద్రపరచాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం రక్తం అందించిన దాతలకు సర్టిఫికెట్లు అందించారు. కళాశాలలో జువాలాజీ ల్యాబ్‌కు వెళ్లి వివిధ రసాయనాల ద్వారా భద్రపరిచిన జంతువులను కీటకాలను పరిశీలించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత, వైస్ ప్రిన్సిపల్ అయోధ్యరెడ్డి, జిల్లా వైద్యాధికారి ధనరాజ్, డిగ్రీ కళాశాల సిబ్బంది, ప్రభుత్వ అసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

**ధూళిమిట్ట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అలీ అన్నారు. గురువారం మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని విద్యార్థిని విద్యార్థులకు మద్దూరు పోలీసులతో పాటు హుస్నాబాద్ షీటీం బృందం ఆధ్వర్యంలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని తెలిపారు. అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలు, ఆలోచనలకు తావివ్వకూడదని, సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీం బృందం, ఏఎస్సై సదయ్య, మహిళా కానిస్టేబుళ్ళ స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నర్సారెడ్డి

**మర్కుక్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి సోదరుడు సాయిరెడ్డి కృష్ణారెడ్డి బుధవారం ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా అతడి మృతదేహాన్ని మర్కుక్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి గురువారం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి వద్ద మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మార్చురీలోని సాయిరెడ్డి కృష్ణారెడ్డి మృతదేహాన్ని పరిశీలించి పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బూరి మల్లేశంగౌడ్, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రైతులకు యూరియాను అందించాలి
### -బిజెపి నేత జశ్వంత్‌రెడ్డి


మాట్లాడుతున్న మాదాడి జశ్వంత్‌రెడ్డి

**గజ్వేల్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):** రైతులకు యూరియాను కొరత లేకుండా అందించాలని బిజెపి రాష్ట్ర నాయకులు మాదాడి జశ్వంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. మహిళలు యూరియా కోసం కొట్టుకునే పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల రోడ్డు ఎక్కాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరిస్తుందని, రుణమాఫీ, రైతు భరోసా అంతంత మాత్రమే అందించి చేతులు దులుపుకుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోమని లబ్ధిదారులకు చెప్పి ప్రభుత్వం ఇంత వరకు నిధులను విడుదల చేయలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాంరెడ్డి, దేవేందర్‌చౌదరి, లక్ష్మీనరసింహారెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి
### ఎబివిపి రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్


రామాయంపేట బస్టాండ్ ముందు ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదలచేయాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం నాడు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని స్థానిక బస్టాండ్ ముందు రోడ్డుపై బైటాయించి నిరసన కార్యక్రమంచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల హక్కు అని, మీరు ఇచ్చే బిక్ష కాదన్నారు. అది మీరు గుర్తుపెటుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు గోసలు పడుతుంటే ముఖ్యమంత్రి ఏమాత్రం చలన లేకుండా వ్యవహారిస్తున్నాడని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ ప్రజలను మభ్యపెడుతూ రోజులు గడుపుతున్నారని దుయ్యబట్టారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థి పరిషత్ పెద్దఎత్తున నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సంయుక్త కార్యదర్శి అర్జున్, కార్యకర్తలు హరిహర, ఆదర్శ్, చందు, మల్లికార్జున్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల రద్దుకు కార్మికులు ఉద్యమించాలి
### -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ మల్లికార్జున్

**గజ్వేల్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):** కార్మిక హక్కులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, ఇందుకు ప్రతి కార్మికుడు ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ మల్లికార్జున్ పిలుపునిచ్చారు. గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశానికి హాజరై మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసిందన్నారు. దీంతో కనీస వేతన హక్కు చట్టం, సమాన పనికి సమాన వేతనం చట్టం, బోనస్ చట్టం, గ్రాట్యుటీ, పెన్షన్, పనిభద్రత, సెలవులు ఇతర సౌకర్యాలు లేకుండా చట్టాల వల్ల కార్మికుల హక్కులు పూర్తిగా హరించివేసిందన్నారు. కార్మిక సంఘాల భేరసారాల శక్తి తగ్గించడమే కాకుండా కార్మిక సంఘాల ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తుందన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు ఉద్యమించాలన్నారు. భవిష్యత్ పోరాటాలకు కార్మిక వర్గం తరపున మెదక్ జిల్లా కేంద్రంలో డిసెంబర్‌లో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై, బడా పెట్టుబడిదారుల యాజమాన్యాలపై ఉద్యమాలు, పోరాటాలు చేయడానికి, కార్మిక హక్కులు సాధించుకోవడానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని, ఈ మహాసభను జయప్రదం చేయడానికి ప్రతి కార్మికుడు కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు దువ్వల బిక్షపతియాదవ్, ప్రధాన కార్యదర్శి నాసగోని వేణుగోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి, యూనియన్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, వెంకట్రావు, ఎస్.రవికుమార్, ఎస్‌కె.సాజిద్, అల్వాల చంద్రశేఖర్‌రెడ్డి, ఏ.శ్రీనివాస్, ఏ.స్వామి, జి.మల్లయ్య, కె.రాజగోపాల్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జొన్నలగడ్డ మల్లికార్జున్

## మల్లికార్జునస్వామి ఆలయ హుండీ లెక్కింపు

-హుండీ ఆదాయము రూ.10,25,254



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో ని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం హుండీ ఆదాయం గురువారం లెక్కించడం జరిగింది. జిల్లా దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, ఆలయ ఈఓ శశి ధర్, దేవస్థాన చైర్మన్ సుధాకర్‌యాదవ్ సమక్షంలో పాలకవర్గ సభ్యులు, భక్తులు హుండీలెక్కింపు ప్రారంభించారు. 193రోజులకుగాను ఆలయం లోని హుండీనగదు రూ.10,25,254 ఆదాయంవచ్చింది. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు దండు రమేష్, మహేష్‌కుమార్, ఎల్లయ్య, మల్లేష్, దీపగౌడ్‌తోపాటు, దేవదాయశాఖ అధికారులు, సేవాసమితిసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో ఓటరు తుది జాబితా ప్రదర్శన

-51 పోలింగ్ కేంద్రాలు-24990 మంది ఓటర్లు



సిర్గాపూర్‌లో ఓటరు తుది జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

**సిర్గాపూర్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా గ్రామాల్లో 51 పోలింగ్ కేంద్రాల్లో 24990 మంది ఓటర్లు నమోదు అయి ఉన్నారని ఎంపిడిఓ శారద తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు తుది జాబితాను ఎంపిడిఓ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుజాత మాట్లాడుతూ 24990 మంది ఓటర్లలో 12595 మంది పురుషులు, 12394 మంది మహిళలు ఉన్నారన్నారు. త్వరలో జరగబోయే ఒక జడ్పీటిసి, 8 ఎంపిటిసి, 28 గ్రామ పంచాయితీలకు ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేస్తే మండలంలో ఎన్నికలను సజావుగా జరిపేందుకు సిద్దంగా ఉన్నట్లు ఎంపిడిఓ సుజాత వివరించారు.

విద్య, వైద్య దోపిడీని

## చట్టాల ద్వారానే నియంత్రించాలి

-విద్య, వైద్యంపై విద్యార్థులు, యువజనలు పోరాడాలి
-ఎఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి



మాట్లాడుతున్న ఎఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి

**నారాయణఖేడ్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
విద్య, వైద్య దోపిడీని చట్టాలద్వారానే నియంత్రించాలని, విద్య, వైద్యం పై విద్యార్థులు, యువజనలు పోరాడాలి అని, ఎఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి అన్నారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో విద్య, వైద్యం ప్రభుత్వరంగంలో కొనసా గించాలి అని జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎఐఎఫ్‌డిఎస్ నాయకులు ముత్తెన్నగారి శ్రీకాంత్, అరుణ్, సంతోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మూడవరోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

-రెండునెలల జీతాలు లేకపోవడంతో చెట్ల ఆకులుతింటూ నిరసన




ధర్నా చేస్తున్న మున్సిల్ కార్మికులు

**సదాశివపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
సదాశివపేట మున్సిపాలిటీలో మున్సిపల్ కార్మికులకు రెండు నెలల జీతాలు తక్షణమే ఇవ్వాలని, కార్మికుల పట్ల అధికారుల నిరక్ష్య వైఖరి నశించాలని మున్సిపల్ జనరల్ పండు నుండి కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ఇతర వాటికి ఖర్చుపెట్టిన వారిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ డిమాండ్‌చేశారు. మూడవరోజు మున్సిపల్ కార్యాలయం ముందు జీతాలు రాకపోవడంతో చెట్లు ఆకులుతింటూ నిరసన తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ఎ.అంజయ్య, శ్రీనివాస్, నగేష్, చుక్కల రవికుమార్, బాలరాజ్, పవన్, నర్సింలు, కృష్ణ, గణేష్, మాణిక్యం, రుక్కమ్మ, లలిత, శ్యామమ్మ, లక్ష్మి, అమృత మ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వీడిన జలదిగ్బంధం ...తెరుచుకున్న ఆలయం

**పాపన్నపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి జలదిగ్బంధం వీడింది. 27 రోజులుగా అమ్మవారి ఆలయం జలదిగ్బంధంలోనే ఉన్నసంగతి విదితమే. భారీవర్షాల నేపథ్యంలో సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని వదలడంతో వనదుర్గామాత ఆలయం సమీపంలో ఉన్న 30శతకోటి ఘనపుటడుగుల వనదుర్గాప్రాజెక్టు పూర్తిగానిండి పొంగిపొర్లింది. వన దుర్గామాత ఆలయం ముందున్న ఏడుపాయల్లో ఒకటైన నదీపాయ ఉధృతంగా ప్రవహించడంతో అమ్మవారి ఆలయానికి భక్తుల రాకపోకలు స్తంభించాయి. దీంతో గతనెల ఆగస్టు 14న అమ్మవారి ఆలయాన్ని తాత్కా లికంగా మూసివేసిన విషయం విదితమే. వనదుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ప్రతిష్ఠించి భక్తులకు అమ్మదర్శనం కల్పించారు. 27 రోజుల తర్వాత గురువారం నీటిప్రవాహం పూర్తిగాతగ్గడంతో ఆలయం లోని చెత్తాచెదారాన్ని శుభ్రంచేసి వేకువఝామునే అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి దర్శనాన్ని పునఃప్రారంభించారు. భక్తులు, సందర్శకులు నదీపాయల్లో తనివితీరా పుణ్య స్నానాలు ఆచరించి వనదుర్గామాత దర్శనానికి బారులు తీరారు. ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# వైద్యసేవలు పూర్తిస్థాయిలో అందించాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్
-ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్ రాహుల్‌రాజ్



కొల్చారం పిహెచ్‌సిలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**కొల్చారం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
కొల్చారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్‌పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయి లెట్స్, వాక్సినేషన్‌ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్‌కు ఎంతమంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల స్టోర్‌రూమ్‌లో స్టాక్‌వివరాలను తనిఖీచేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరా లను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచా లని, స్క్రాప్‌ను వెంటనే తొలగింపచేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశిం చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలు పూర్తిస్థాయిలో అందించాలని తద్వారా ప్రజల్లో ప్రజా వైద్య సేవలపై నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఈకార్య క్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ఆరోగ్యకేంద్ర సిబ్బంది తది తరులు ఉన్నారు.

## మా కాలనీకి పార్క్ కావాలి..!

-దుర్గానగర్ కాలనీవాసుల విజ్ఞప్తి



పార్కు కేటాయింపుపై వినతిపత్రం సమర్పిస్తున్న కాలనీవాసులు

**అమీన్‌పూర్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట దుర్గానగర్ కాలనీలో పార్కు కేటాయింపుపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. గురువారం బిజెపి అమీన్‌పూర్ మండల అధ్యక్షులు ఈర్ల రాజుముదిరాజ్ ఆధ్వర్యంలో దుర్గానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యు లు, కాలనీవాసులు, పార్టీ నాయకులు కలిసి తహసీల్దార్ వెంకటేష్‌కి మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్య క్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు రాజేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ నల్లగోని, నాయకులు గోరకడి శ్రీకాంత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శాంతిదేవి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు మెహర్ ప్రసాద్, రాకేష్ సముద్రాల, నాగేంద్ర, రాకేష్ కల్వకుంట్ల, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా వర్షంలోనే ధర్నాచేస్తున్న ఎమ్మెల్యే



రైతుల పక్షాన వర్షంలోనే ధర్నాలో పాల్గొన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి

**కౌడిపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో గల 33/11 కెవిఎ సబ్ స్టేషన్ నుండి అక్రమంగా 50ఎంవిఎ బూస్టర్ (పవర్‌ట్రాన్స్‌పార్మర్)ను సదాశివ పేటకు తరలించి దానికి 10/16 ఎంవిఎను అమర్చడంతో కౌడిపల్లి, కోల్చారం, చిలిప్‌చెడ్ మండలాలలోలో వోల్టేజ్ సమస్యలు తలెత్తి రైతుల బోర్లు కాలిపోయి పంటలు ఎండిపోతుండడం పట్ల నిరసిస్తూ మూడు మండలాలకు చెందిన రైతులు గురువారం 765డి జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. రైతులకు మద్దతుగా వర్షాన్నిసైతం లెక్క చేయకుండా రైతులపక్షాన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ధర్నాలో కూర్చు న్నారు. కాగా ఇదే సమస్యపై గత ఫిబ్రవరి నెల 20వ తేదీన లో వోల్టేజ్‌తో కాలిపోతున్న వ్యవసాయ ట్రాన్స్‌పార్మర్లు సబ్‌హెడింగ్‌గా (రాత్రికిరాత్రే పవర్‌ట్రాన్స్‌పార్మర్ల తరలింపు, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆందోళన తప్ప దంటున్న రైతులు) వార్తలో ప్రత్యేకకథనంతో స్పందించిన ట్రాన్స్‌కో అధికా రులు వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మూడు మండలా లకు చెందిన బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యకర్తలు, మూడు మండలాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కంగ్టి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
ఈ నెల 13వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్విని యోగం చేసుకోవాలని కంగ్టి సిఐ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో పెట్టుకున్న కేసులతో ఇరువురు కోర్టులచుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథాచేసుకోకుండా రాజీ చేసుకునేందుకు లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్థుడు ఇద్దరూ తమ ఆధార్‌కార్డులను తీసుకొని పోలీస్‌స్టేషన్‌కిగాని, కోర్టుకుగాని రావాలని సూచించారు. కార్య క్రమంలో ఎస్సై దుర్గారెడ్డి తదితరులు ఉన్నారు.

## విడిసిలపై చర్య తీసుకోవాలి

**మునిపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పిప్రీలో మంగళవారం గౌడ కుటుం బాలు తమ వృత్తిచేసుకునే కల్లుసీసా ధర మూడు రూపాయలు పెంచినందుకు గాను 54 గౌడ కుటుంబాలను ఎలాంటి చట్టబద్ధతలేని గ్రామ అభివృద్ధి కమిటీ వాళ్లు గ్రామ బహిష్కరణ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యవసర ధరలతో అక్రమమద్యం, బెల్టుషాపులతోకల్లు అమ్మకాలు లేకపోవడంతో, ప్రతి సంవత్సరం విలేజ్ అభివృద్ధి కమిటీకి రూ.10లక్షలు చెల్లించడంతో కష్టమవు తుండడంతో12 కల్లు సీసా3 మూడు రూపాయలు అదనంగా పెంచడం జరిగిందన్నారు. ఇతర వస్తువుల ధరలు పెరిగినా వాటి గురించి మాట్లాడని విడిసిలు కేవలం గౌడకులస్థులను గ్రామ బహిష్కరణచేయడం ఏమిటన్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే నిజాంబాద్ జిల్లాలో అక్రమంగా చట్టబద్ధతలేని విడిసిలపై చర్య తీసుకోవాలని, విడిసి నాయకులపై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గౌడ సోదరులకు రక్షణకల్పించి కల్లుగీత కార్మికులకు ఉపాధిని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## డిఎల్‌పిఓ కార్యాలయం ఏర్పాటుచేయాలి

-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం



కార్యాలయంలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీచైర్మన్ నరోత్తం

**జహీరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
జహీరాబాద్ డివిజన్‌గా ఏర్పడి 10సంవత్సరాలు గడిచినా పట్టణంలో డిఎల్‌పిఓ కార్యాలయం ఏర్పాటు చేయకపోవడం ఏమిటని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సిఎం విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## భూభారతి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి

-కలెక్టర్ రాహుల్‌రాజ్



ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**కొల్చారం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
కొల్చారం తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. భూభారతి రెవెన్యూ దరఖాస్తులను వేగవంతం చేసి తక్షణమే పరిష్కరించాలని అన్నారు. భూభారతి రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామసభల ద్వారా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని తహసీల్దార్ శ్రీనివాస్‌చారిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కానికి చొరవ చూపాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు వున్నారు.

# ఇసుక పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే




జెండా ఊపి ఇసుక పంపిణీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులోని వ్యవసాయం మార్కెట్ గోదాం దగ్గర ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా అర్హులైన బహు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు 5 లక్షల రూపాయలను మంజూరు చేయడమే కాకుండా 8 ట్రాక్టర్ల ఇసుకను కూడా అందిస్తున్న సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతిలు ఇసుక బజార్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన బహు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లను ఒక్కొక్క ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలతో పాటు 8 ట్రాక్టర్ల ఇసుకను కూడా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. నేను ఎన్నో రోజులుగా ఇసుక కొరకు అధికారులను ఎన్నో సార్లు ఇసుక గురించి ప్రస్తవించగా వారు కొంచెం లేట్ చేసినా లేట్ అంటే ఇసుక రవాణా సౌకర్యంలేక లేట్ అయ్యింది కాని ఇసుకను మా నియోజకవర్గానికి అందించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు రాలు ఇసుకను మీ గ్రామ పంచాయతీ కార్యదర్శి కలిసి అధికారులతో మాట్లాడి మీ సొంత సౌకర్యం అంటే ట్రాక్టర్ కాని, ఇతర వాహనాలను కాని తెచ్చుకొని ఇసుకను తీసుకొని వెళ్లాలని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదైనా మాట ఇచ్చిందంటే ఆ మాటను తప్పకుండా నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని ఎమ్మెల్యే అన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్‌ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఏ ఒక్కరికి కూడా ఒక్క ఇల్లును మన నియోజకవర్గం లో ఇవ్వలేదని ఎమ్మెల్యే అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ పేదప్రజల శ్రేయస్సుకోరే పార్టీ అని ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉప యోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమం లో ఎమ్మెల్యేతోపాటు ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘనసన్మానం

**సదాశివపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ వృత్తిలో మంచి సేవలు అందించిన దయానంద్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంపై స్థానిక భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో1983 84 పదవ తరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా మంచిసేవలను అందించి రాష్ట్రస్థాయి అవార్డు సాధించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతస్థాయి అవార్డులు దక్కించుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మిత్రబృందం ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, సభ్యులు శంకర్‌గౌడ్, ప్రమోద్‌కుమార్, రవి, సంగమేశ్వర్, నందీశ్వర్, రజనీకాంత్, జనార్ధన్, శ్రీశైలం, చంద్రశేఖర్, కంది కృష్ణ, శివకుమార్, వెంకటేశం, శంకరప్ప, మహి స్వామి, వెంకట్రావు, మారుతి, శ్రీనివాస్‌రెడ్డి, దేశెట్టి, సంఘన్న, రవి పాల్గొన్నారు.

## కురుమసంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కురుమసంఘం కార్యవర్గం

**సదాశివపేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
సదాశివపేట మండల కురుమసంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక ఎన్ గార్డెన్‌లో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కురుమసంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎగే.మల్లేశం కురుమ, ప్రధానకార్యదర్శి బండారు సత్యనారాయణకురుమ పాల్గొ న్నారు. జిల్లా కురుమసంఘం అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్‌కురుమ, గూడెపు మల్లయ్యకురుమ, ఐసి మోహన్‌కురుమ, డాక్టర్ జి.శ్రీహరి కురుమ, బండారి పాండుకురుమ, ధనసరి ప్రకాష్‌కురుమ, గోరుగంటి రమేష్‌కురుమ, ఆందోల్ కృష్ణకురుమ, ప్రభుకురుమ పాల్గొన్నారు. సదా శివపేట మండల కురుమసంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ఏటిగడ్డ సంఘం మాజీసర్పంచ్ శివలింగ నరసింహులు, ప్రధానకార్యదర్శి కాశి పురం రవికుమార్‌కురుమ, యువత అధ్యక్షులు కొత్తగాడి సురేష్ కురుమ, కార్యవర్గసభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమం లో మండల మాజీ అధ్యక్షులు గడ్డమీది సత్యనారాయణకురుమ, సింగూరి సత్యనారాయణకురుమ, పెద్దగొల్ల రాందాస్‌కురుమ, శివలింగ గోపాల్‌కురుమ, కొత్తగుళ్ల సోముకురుమ, శివకుమార్‌కురుమ, అశోక్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## ఉసిరికపల్లిలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

**మనూర్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఉరిసిరపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు త్రివేణి, స్పందన, రాయిల్లి పాఠశాల ఉపాధ్యాయులు పండరి, రాజు, విజేందర్, పోషకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు దిండివార్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మం, నందురావ్, శ్రీనివాస్ రావు, దిగంబర్‌రావు, సోఫీ పాషా, గంగారం పటేల్, వెంకట్‌రావ్, రాములు, పవన్, సంగమేష్, భవిష్య భారత్ ఎన్‌జిఓ డిప్యూటీ మేనేజర్ జహంగీర్, యూత్ ఫర్ హుమ్యానిటీ అధ్యక్షులు అసద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ బాధితుని పరామర్శించిన మెదక్ ఎంపి

-తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5000లు అందజేత



బాధితుని కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ ఎంపి రఘునందన్ రావు, వాల్దాస్ మల్లేశ్‌గౌడ్

**కౌడిపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని ముట్రాజ్‌పల్లి గ్రామంలో ఇటీవల గ్యాస్ లీకై సిలిండర్ పేలుడు ఘటనలో సర్వం కోల్పోయిన ఆకుల శ్రీనివాస్ కుటుంబీకులను మెదక్ ఎంపి రఘునందన్‌రావు గురువారం పరామర్శించారు. కుటుంబీకులకు ధైర్యం చెప్పిన ఎంపి సంఘటన జరిగిన విషయాలను బాధితుని ద్వారా తెలుసుకుని, వారికి అన్నివిధాల తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌తో పాటు హెచ్‌పి గ్యాస్ అధికారి మధుసూదన్‌తో మాట్లాడి అతితొందరలో నష్టపరిహారం చెల్లించాలని, ఇల్లు మంజూరీ చేయాలని వారికి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తక్షణ ఆర్థికసహాయం కింద ఎంపి రూ.5000లు ఆకుల శ్రీనివాస్‌కు అందించారు. కార్యక్రమంలో ఎంపితో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడు, ఉపాధ్యక్షులు ఖాజిపేట రాజేం దర్, మండల అధ్యక్షులు రాఖేష్, బిజెపి నాయకులు బాలరాజ్, నరేష్, సాయి, అనిరుద్, నందు తదితరులు పాల్గొన్నారు.

## నేటియువత ముందడుగు వేయాలి

-ఎస్ఐ బి.సౌజన్య



మొక్కలు నాటుతున్న ఎస్ఐ తదితరులు

**బెజ్జంకి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**
సమాజ శ్రేయస్సుకు నేటియువత ముందడుగు వేయాలని ఎస్ఐ బి. సౌజన్య అన్నారు. గురువారం మండలకేంద్రంలో యువజన నాయ కులు సంగెం మధు ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద రోడ్డు డివైడర్ మధ్యలో పూలమొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలవ్యాప్తంగా అన్నిగ్రామాల్లోని యువజన సంఘాల సభ్యులు పర్యావరణ పరిరక్షణలోభాగంగా మొక్కలునాటి సం రక్షించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఒగ్గు దామోదర్, ఎఎంసి మాజీచైర్మన్ అక్కరవేణి పోచయ్య, మాజీసర్పంచ్ రావుల నర్సయ్య, గ్రామస్థులు, ఆలయసిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.